మెదక్‌లోని దాయరలో సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

ఇండ్ల సర్వే పక్కాగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్, డిసెంబర్ 17 (నమస్తే తెలంగాణ) : అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ మున్సిపాలిటీలోని దాయర వీధిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలో కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇండ్లులేని నిరుపేదలకు నివాసం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తోందని, దరఖాస్తుదారులు సంబంధిత పత్రాలను ముందస్తుగా అందుబాటులో పెట్టుకొని సర్వే వేగవంతం అయ్యేందుకు సహకరించాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరించి ఇందిరమ్మ యాప్‌లో లాగిన్ అయ్యి వివరాలను పక్కగా నమోదు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలని, సర్వే జరిగే సమయంలో ప్రజలు అందు బాటులో ఉండే విధంగా షెడ్యూల్ గురించి ముందుగానే సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఇండ్ల సర్వేను తనిఖీ చేసిన కలెక్టర్

కొల్చారం, డిసెంబర్ 17: మండలంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పోతంశెట్టిపల్లి గ్రామాన్ని సందర్శించి సర్వే చేస్తున్న తీరును పరిశీలించారు. ఎంపీడీవో కృష్ణవేణి, ఓపీవో మహిపాల్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ అరుంధతి ఉన్నారు.

క్రీడల్లో మెదక్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

మెదక్, డిసెంబర్ 17 (నమస్తే తెలంగాణ) : జిల్లా స్థాయిలో క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీల్లో పాల్గొనే అవకాశం వస్తుందని, మెదక్ జిల్లా పేరును క్రీడల్లో ప్రథమ స్థానంలో నిలపాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆకాంక్షించారు. మంగళవారం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో సీఎం కప్ జిల్లాస్థాయి క్రీడా పోటీలు కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ ఉదయకుమార్‌రెడ్డి, జిల్లా క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు, డీఎఫ్‌వో జోజీ, తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, డీపీఆర్‌వో రామచంద్రరాజుతో కలిసి కలెక్టర్ క్రీడోత్సవాలకు సంబంధించిన క్రీడాజ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభించారు. తెలంగాణ స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతిభావంతులైన క్రీడాకారులుగా తయారు కావాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఓటమి గెలుపునకు నాంది పలుకుతుందని ఓడిపోయామని నిరుత్సాహపడకుండా ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో పీడీల సంఘం సెక్రటరీ శ్రీనివాసరావు, పీడీలు శ్రీధర్ రెడ్డి, మాధవరెడ్డి, రమేశ్, రాజేందర్, సంబంధిత వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడలను ప్రారంభిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

యాసంగి సాగుపై రైతులకు అవగాహన

పెద్దశంకరంపేట, డిసెంబర్ 17 : రైతులకు యాసంగి సాగుపై రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవ సంరక్షణ నిపుణులు డాక్టర్ మాలతి, గోపి రైతులకు అవగాహన కల్పించారు. మంగళవారం మండల పరిధిలోని శివయపల్లి రైతువేదికలోని వీడియో కన్ఫరెన్స్‌లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. వ్యవసాయాధికారి కృష్ణ, ఏఈవోలు మమత, వినీత్, అఖిల్ హుస్సేన్, తదితరులు ఉన్నారు.

స్వయంభూ శివలింగ క్షేత్రమైన వెల్దుర్తి మండలంలోని బస్వాపూర్ పంచాయతీ శ్రీభ్రమరాంబ సహిత మల్లిఖార్జున స్వామి దేవాలయం(మల్లన్న గుట్ట) వద్ద మంగళవారం మహారుద్రాభిషేకాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి పాల్గొని పూజలు చేశారు.

-వెల్దుర్తి, డిసెంబర్ 17

విజిలెన్స్ అధికారుల తనిఖీ

నిజాంపేట, డిసెంబర్ 17 : మండలంలోని నందిగామలో పీడీఎస్ బియ్యం ఉన్నాయన్న అనుమానంతో ఈ నెల 9న ఓ ఇంటిని విజిలెన్స్ అధికారులు సీజ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ రాజేశ్వరి నందిగామకు చేరుకొని స్థానిక ఆర్ఐలు ఇమాద్, ప్రీతి, ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో ఇంటికి వేసిన సీజ్‌ను తొలిగించి తనిఖీ చేశారు. 30 కిలోల మేర నూకల బియ్యం బస్తాను గుర్తించారు. శాంపిల్‌ను ఉన్నత అధికారులకు పంపించామని తెలిపారు. ఏఎస్సై జైపాల్ రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

పరిశీలిస్తున్న సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ రాజేశ్వరి

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

చేగుంట, డిసెంబర్ 17 : చేగుంట మండలం చిట్టోజిపల్లి గ్రామానికి చెందిన నరేశ్‌కు సీఎం సహాయనిధి చెక్కును చేగుంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోమండ్ల నారాయణ రెడ్డి అందజేశారు. ఇటీవల అనారోగ్యంతో నరేశ్ చికిత్స పొందాడు. మంజూరైన రూ. 15.500 చెక్కును మంగళవారం బాధిత కుటుంబానికి అందజేశారు. జిల్లా మాజీ రైతు బంధు డైరెక్టర్ చెర్యాల మోహన్‌రెడ్డి, శ్రీను, తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

చేగుంట,డిసెంబర్ 17: మండల కేంద్రమైన చేగుంటలో ఇటీవల మృతి చెందిన జంగాల గణేశ్ బాధిత కుటుంబానికి మంగళవారం జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు అయిత పరంజ్యోతి పరామర్శించి, రూ. 5 వేలు అర్థిక సాయం అందజేశారు. చేగుంట సొసైటీ డైరెక్టర్, అయిత రఘురాములు, గాండ్ల శ్రీనివాస్,ఎర్ర యాదగిరి, ఎండీ సాదుల్లా, జంగాల సత్తయ్య,పోచయ్య, భూమయ్య,మహేశ్ తదితరులు ఉన్నారు.

ఆర్డీవో చొరవతో తెరుచుకున్న ఈఎస్ఐ దవాఖాన

తూప్రాన్, డిసెంబర్ 17: తూప్రాన్ మున్సిపల్ పరిధి పోతరాజ్‌పల్లి కమాన్ వద్ద ఉన్న ఈఎస్ఐ దవాఖాన అద్దె భవనంలో కొనసాగుతున్నది. గతంలో అద్దె సరిగా చెల్లించడం లేదని పలుమార్లు ఈఎస్ఐ దవాఖాన భవనానికి ఆ భవన యజమాని తాళం వేశారు. ఈ క్రమంలో దవాఖాన అద్దె చెల్లింపులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయంటూ తాజాగా మంగళవారం మరోసారి తాళం వేయడంతో సిబ్బంది బయటే ఉండిపోయారు. దీంతో తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి ప్రత్యేక చొరవతో తీసుకొని దవాఖానను మళ్లీ తెరిపించారు. తూప్రాన్ డిప్యూటీ తహసీల్దార్ ప్రభు, సిబ్బంది పాల్గొన్నారు.

తుకిని కేవీకేలో సభాస్థలి పరిశీలన

కౌడిపల్లి, డిసెంబర్ 17 : మండలంలోని తుకిని కేవీకేలో ఈనెల 25న ఉప రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో మంగళవారం రాష్ట్రపతి పర్సనల్ సెక్రటరీ భరద్వాజ్, జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి, అదనపు కలెక్టర్ నాగేశ్, జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్ రెడ్డి, అటవీ అధికారి జోజీ, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి ఉన్నత అధికారుతో సమావేశమై ఏర్పాట్లను పరిశీలించారు.

నర్సాపూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్

చిలిపిచెడ్:చిట్కుల్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

వెల్దుర్తిలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కౌడిపల్లి : వెల్మకన్నలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

నిరసనలు.. వినతి పత్రాలు

మెదక్ జిల్లా వ్యాప్తంగా లగచర్ల ఘటనపై అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలు అందజేసిన బీఆర్ఎస్ శ్రేణులు

మెదక్ జిల్లావ్యాప్తంగా మంగళవారం లగచర్ల రైతులపై అక్రమ కేసులు నమోదు చేయడంతోపాటు జైలులో నిర్బంధించడంపై నిరసనలు వెల్లువెత్తాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ మోసం చేసిందని మండిపడ్డారు.

-మెదక్ జిల్లా నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, డిసెంబర్ 17

శివ్వంపేటలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కొల్చారం : వరిగుంతంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొల్చారం: చిన్నఘనపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నేతలు

కేజీవీబీలో తహసీల్దార్, ఎంఈవో పర్యవేక్షణ

చిలిపిచెడ్, డిసెంబర్ 17 : మండలంలోని చిట్కుల్ గ్రామ శివారులోని కేజీవీబీ పాఠశాలలో మురుగు కాల్వలు నిండిపోవడంతో వాటిని తహసీల్దార్ ముసాద్దీక్, ఎంఈవో విఠల్ మంగళవారం పర్యవేక్షించి సమస్యలను పరిష్కరించారు. తహసీల్దార్, ఎంఈవో ఇద్దరు కలిసి జేసీబీతో మురుగు కాల్వలను శుభ్రం చేయించారు. ఆర్ఐ సునీల్ సింగ్ చౌహాన్, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

కాల్వలను శుభ్రం చేయిస్తున్న తహసీల్దార్ ముసాద్దీక్, ఎంఈవో విఠల్

కల్వకుంటలో మెగా వైద్య శిబిరం

నిజాంపేట, డిసెంబర్ 17 : మండలంలోని కల్వకుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆర్వీఎం దవాఖాన సిబ్బంది ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరం వద్దకు చేరుకున్న ప్రజలకు దవాఖాన సిబ్బంది ఉచితంగా బీపీ, షుగర్ వైద్య పరీక్షలు చేయడంతో పాటు అనారోగ్యంగా ఉన్నవారికి మందులను పంపిణీ చేశారు. డాక్టర్లు లస్యారెడ్డి, కల్యాణ్, రుత్విక్ రాహుల్, పవన్, లక్ష్మణ్ సిబ్బంది ఉన్నారు.

గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న ఆర్వీఎం దవాఖాన సిబ్బంది

విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

టేక్మాల్, డిసెంబర్ 17 : విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సంఘం టేక్మాల్ మండల ప్రధాన కార్యదర్శి తంపులూరి శంకర్‌రావు డిమాండ్ చేశారు. జాతీయ పెన్షనర్ల డే సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు పలు సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు విఠయ్య, సభ్యులు నర్సింహులు, మోహన్, సుధాకర్, గఫార్, షాహిద్, తదితరులు ఉన్నారు.

రామాయంపేటలో..

రామాయంపేట, డిసెంబర్ 17 : రామాయంపేట పట్టణంలోని పెన్షనర్ల డేను ఘనంగా నిర్వహించారు. మంగళ వారం పట్టణంలోని పెన్షనర్ల ఉద్యోగులను వారి కార్యాలయంలో ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. సీనియర్ పెన్సనర్స్‌ను ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల నాయకులు సబ్బని శ్రీనివాస్, నవాత్ ప్రమోద్ సన్మానించి మాట్లాడారు. ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదన్నారు. పెన్సన్లు తీసుకునే ప్రతి ఒక్క విశ్రాంత ఉద్యోగి సమాజ సేవకు ఉపయోగ పడాలన్నారు.

ఆన్‌లైన్‌లో వివరాలు సక్రమంగా నమోదు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీవో పద్మలత

పెద్దశంకరంపేట, డిసెంబర్ 17 : అంగన్‌వాడీ కేంద్రాల వివరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేయాలని అల్లాదుర్గం సీడీపీవో పద్మలత అన్నారు. మంగళవారం స్థానిక ఎల్లమ్మ ఆలయంలో పెద్దశంకరంపేట, రేగోడ్, అల్లాదుర్గం, టేక్మాల్ మండలాల అంగన్‌వాడీ టీచర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో లోపాలు లేకుండా పని చేయాలని సూచించారు. ఆయా మండలాల ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

నర్సాపూర్ వైపర్ కళాశాలలో క్రీడలను ప్రారంభిస్తున్న ఎస్సై లింగం

నర్సాపూర్, డిసెంబర్ 17 : క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి ఎంతగానో తోడ్పడతాయని ఎస్సై లింగం వెల్లడించారు. మంగళవారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని విష్ణు ఫార్మసీ కళాశాలలో విష్ణు కప్-2024 కార్యక్రమాన్ని ఎస్సై ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై లింగం మాట్లాడుతూ యువత వీడియో గేమ్స్‌కు బానిసలుగా మారుతున్నారని, క్రీడలపై శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేశ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఈ నెల 17 నుంచి 21 తేదీ వరకు కొనసాగుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో బీవీఆర్ఐటీ డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, అడ్మిన్ డిపార్ట్‌మెంట్ సురేశ్, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ మురళీధర్, శ్రావణి, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

చీడపీడలపై రైతులకు అవగాహన

రామాయంపేట, డిసెంబర్ 17 : చీడపీడలపై రైతులకు వీడియో కాన్ఫరెన్సు ద్వారా హైదరాబాద్ వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. మంగళవారం రామాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏవో రాజ్‌నారాయణ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. యాసంగి పంటలు వేసుకున్న రైతులు వ్యవసాయ శాఖ సూచనలు, సలహాలు కచ్చితంగా పాటించాలన్నారు. కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ విస్తీర్ణ అధికారులు ప్రవీణ్, సందీప్ రైతులు ఉన్నారు.

పరిశుభ్రత పాటించకపోతే కఠిన చర్యలు

చిన్నశంకరంపేట,డిసెంబర్17 : విద్యార్థులు నాణ్యమైన భోజనాన్ని వండి పెట్టాలని పరిశుభ్రత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని డీఈవో రాధాకిషన్ సూచించారు. మంగళవారం మండల పరిధి చందంపేటలోని ప్రాథమిక, జడ్పీ ఉన్నత పాఠశాల, రుద్రారంలోని ప్రాథమిక, చిన్నశంకరంపేటలోని కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ భోజనాన్ని పెట్టాలన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో రాధాకిషన్

సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులకు పీఆర్టీయూ మద్దతు

టేక్మాల్, డిసెంబర్ 17 : సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు చేపట్టిన నిరసన దీక్షకు టేక్మాల్ మండల పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం సంఘీభావం తెలిపింది. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలను అమలు చేయాలని కోరుతూ ఉద్యోగులు చేపట్టిన నిరసన దీక్ష 8వ రోజుకు చేరుకున్నది. ఇప్పటికైనా సీఎం ఇచ్చిన హామీని అమలు చేసి ఉద్యోగులను ఆదుకోవాలని, లేనియెడల మరింత ఉధృతంగా నిరసన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు దుర్గయ్య, మండలాధ్యక్షుడు అమీరొద్దీన్, నాయకులు సహదేవ్, రమేశ్, సాజిద్‌పాషా, నరేశ్ ఉన్నారు.

నర్సాపూర్‌లో పంచాయతీ కార్మికులను అరెస్టు చేసిన పోలీసులు

నిజాంపేట పోలీస్‌స్టేషన్‌లో అరెస్ట్ అయిన పంచాయతీ కార్మికులు

పంచాయతీ కార్మికుల ముందస్తు అరెస్టు

టేక్మాల్ : పంచాయతీ కార్మికులను ముందుస్తుగా అరెస్టు చేసిన పోలీసులు

పంచాయతీ కార్మికులను మంగళవారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చలో ఇందిరాపార్కు రాష్ట్ర వ్యాప్త ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో అరెస్ట్ చేశారు.

-మెదక్ జిల్లా నెట్‌వర్క్, డిసెంబర్ 17

పెద్దశంకరంపేటలో అరెస్ట్ చేసిన పోలీసులు

రోడ్డు ప్రమాదంలో అయ్యప్ప స్వాములకు గాయాలు

నర్సాపూర్,డిసెంబర్17 : రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అయ్యప్ప స్వాములకు గాయాలైన సంఘటన నర్సాపూర్ అటవీప్రాంతంలోని కొండాపూర్ వద్ద మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ పట్టణానికి చెంది హరిదాస్, జయశంకర్ స్వాములు మెదక్ నుంచి హైదరాబాద్ వెళ్తుండగా కొండాపూర్ అటవీప్రాంతంలో కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇరువురికి గాయాలు కాగా, చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని దవాఖానకు తరలించారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసిన దుండగులు

కొల్చారం, డిసెంబర్ 17 : మండల పరిధిలోని సంగాయి పేట గ్రామ శివారు ప్రాంతంలోని ఓ వ్యవసాయ క్షేత్రం వద్ద ఉన్న త్రీఫేస్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసిన ఘటన మంగళవారం వెలుగు చూసింది. స్థానికుల కథనం ప్రకారం.. సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి అందులోని రాగి వైండింగ్ తీగను దొంగిలించారు. ఈ విషమై కొల్చారం ఏఈ హైమద్ అలీని వివరణ కోరగా ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసిన విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. గతంలో రైతు శ్రీనివాస్ వ్యవసాయ పొలంలోని ట్రాన్స్‌ఫార్మర్‌ను సైతం దుండగులు ధ్వంసం చేశారని తెలిపారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశామని, ఎఫ్ఐఆర్ నమోదైనట్లు తెలిపారు.

విద్యుత్ కార్మిక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

మెదక్, డిసెంబర్ 17 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం నూతన కమిటీని మంగళవారం మెదక్ ట్రాన్స్‌కో కార్యాలయం ఆవరణలో ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం నూతన కార్యవర్గానికి అధ్యక్షత వహించిన జిల్లా సెక్రటరీ ఓరం సత్యనారాయణ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. మెదక్ సర్కిల్ జిల్లా అధ్యక్షుడిగా తమ్మల రమేశ్, గౌరవ అధ్యక్షుడిగా గుట్టమీది అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్, ప్రవీణ్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్‌గా ఉస్మాన్, వడ్ల తిరుపతి ఆర్గనైజింగ్ సెక్రటరీగా రమేశ్ గౌడ్, పి.కిషన్, ఎం.రాజయ్య, సలహాదారు టి.కిరణ్, మెదక్ డివిజన్ అధ్యక్షుడిగా ఆకుల నాగరాజు, సెక్రటరీగా ప్రతాప్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తోఫికల్, సాయిలు, కోశాధికారిగా వెంకటేశ్, డివిజన్ ఉపాధ్యక్షుడు వై భిక్షపతి, గణేశ్, డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాజేశ్, ప్రభాకర్ ఎన్నికయ్యారు. మెదక్ సర్కిల్ కార్యవర్గం సర్కిల్ ఆధ్వర్యంలో అడ్‌హక్ కమిటీ ద్వారా నియమించారు.

రెండు బైకులు ఢీ.. ఇద్దరికి గాయాలు

వెల్దుర్తి, డిసెంబర్ 17 : ఎదురెదురుగా వచ్చిన రెండు బైక్‌లు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన మాసాయిపేట మండల పరిధిలోని బొమ్మారం క్రాస్ రోడ్డు 44వ జాతీయరహదారిపై మంగళవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. ఓవ్యక్తి బైక్‌పై తూప్రాన్ వైపు నుంచి చేగుంట వైపు, చేగుంట వైపు నుంచి బైక్‌పై తూప్రాన్ వైపు మరో వ్యక్తి వెళుతుండగా రెండు బైక్‌లు ఎదురెదురుగా వచ్చి ఢీకొనడంతో ఇద్దరికీ గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం తరలించారు.

నేషనల్ ఫెస్టివల్‌లో పాల్గొనే విద్యార్థులకు ఆర్థిక సాయం

పాపన్నపేట డిపెంబర్17: మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరగనున్న నేషనల్ ఫెస్టివల్‌కు హాజరవుతున్న పాపన్నపేట విద్యార్థులకు వీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ వంగ మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రూ. 10 వేలు మంగళవారం ఆర్థిక సాయం అందజేశారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సుంకరి కృష్ణ చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్‌కు అందజేశారు. 21,22 తేదీల్లో నిర్వహిస్తున్న ఫెస్టివల్‌లో తెలంగాణ నుంచి పాపన్నపేట విద్యార్థులు పాల్గొంటారు.

వెల్దుర్తి ఆర్ఐగా నర్సింగరావు

వెల్దుర్తి, డిసెంబర్ 17 : వెల్దుర్తి ఆర్ఐగా నర్సింగ్‌యాదవ్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. వెల్దుర్తి ఆర్ఐగా విధులు నిర్వహించిన జయ భరత్‌రెడ్డి బదిలీపై చేగుంటకు వెళ్లగా, చేగుంటలో ఆర్ఐగా విధులు నిర్వహిస్తూ, బదిలీపై వెల్దుర్తికి వచ్చారు. మంగళవారం కార్యాలయానికి వచ్చిన ఆర్ఐ నర్సింగ్‌యాదవ్ బాధ్యతలు చేపట్టారు.

పోలింగ్‌స్టేషన్ల తుదిజాబితా ఏర్పాటు

శివ్వంపేట, డిసెంబర్ 17 : శివ్వంపేట మండల వ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న పోలింగ్ స్టేషన్ల జాబితాను ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేశామని ఎంపీడీవో నాగేశ్వర్‌గుప్త తెలిపారు. ప్రస్తుతం రూపొందించిన ఫైనల్ లిస్టు ప్రకారమే మండలంలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో తిరుపతి రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నరేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, తదితరులు ఉన్నారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

చిలిపిచెడ్, డిసెంబర్ 17 : మండలంలోని ప్రభుత్వ భూమిల్లో అనుమతి లేని అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుటామని తహసీల్దార్ ముసాద్దీక్ సూచించారు. మంగళవారం మండలంలోని చండూర్‌లో ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను ఆయన పరిశీలించారు.అనుమతి లేకుండా చేపట్టిన నిర్మాణాలు, షెడ్లను రెవెన్యూ సిబ్బంది కూల్చివేశారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా గ్రామాల్లో ఇంటి నిర్మాణాలు చేపడితే అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మండల ఆర్ఐ సునీల్ సింగ్ చౌహాన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

NOTICE

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT BODHAN

I.A. No. 09 of 2022
in
I.P. No.06 of 2021

Between:
Bodapati Sridhar — Petitioner
V/s.
Nelluri Swamy and 37 others. — Respondents

To
R-37:D.Goverdhan Reddy S/o. Not Known, aged 47 years, Occ: teacher, R/o. & C/o: Pakala Mallesh R/o. H.No.4-63, Manganoor, Maqdumpur Mandal, Medak Dist.

That the above named Petitioner filed the above I.P. against the Respondents for declaring him as "Insolvent". The above I.P. stands posted for your appearance.

Therefore you are hereby directed to appear before the Senior Civil Judge Court Bodhan, Dist.: Nizamabad on 31-12-2024 at 10.30 A.M. (on working day) either by you personally or through pleader in I.A.No.09 of 2022 in I.P.No. 06 of 2021 to give answer to the above case without fail. If you fail to appear before the said court on the said date matter will be heard exparte and decide the case in your absence on merits.

// By Order of the court //
Sd/- K.SUBBA RAO, Advocate,
Bodhan, Dist.: Nizamabad, Cell: 9440004201